# మినీ కథలు

## ఇంగ్లీష్ అత్తగారు

అల్లుడుగారు వంటగకొస్తే పాపం కనీసం అద్దంలో ముఖం చూసుకోడానికి కూడా తీరిక దొరకని "తెలుగు అత్తగార్ల"కో "ఇంగ్లీష్ అత్తగారి" కథ —

ఆ రోజే షర్లీ కూతురు ట్రేసీ తను పెళ్ళి చేసుకోబోయే బాయ్ ఫ్రెండ్ స్టీవ్‌ను ఇంటికి తీసుకొచ్చి తన తలిదండ్రులకు పరిచయం చేస్తానన్నరోజు. రాత్రి సప్పర్ కి పిలిచా రతడిని.

ఆ రోజంతా ఉదయం నుండీ ఒకటే హడావుడి పడిపోతూంది షర్లీ. ఇల్లంతా క్లీన్ చేసి. నీట్‌గా సర్ది. వాజ్‌లోకి ఫ్రెష్ పూలు పెడ్దామని గార్డెన్‌లోకి వెళ్తే చెట్ల నిండుగా పూసిన పూలుకోయాలనిపించలేదు. వెంటనే భర్త ఆఫీసుకు ఫోన్ చేసి త్వరగా రమ్మని. వస్తూ దారిలో తాజా పూలు కొనుక్కు రమ్మని పురమాయించి ఆ రోజు కోసం తనేం డ్రెస్ వేసుకోవాలా అని వార్డ్‌రోబ్ అంతా వెతికి చివరికి డీప్ పింక్ డ్రెస్ తనకు సూటవుతుందా? అనుకుంటూ నిలువుటద్దంలో చూసుకుంటున్న షర్లీ కి చటుక్కున- చిన్నట్నుంచీకొనాలనుకుని టైమ్‌లేక ఈ రోజైనా తీరిక చేసుకుని కొనాలనుకున్న అతి ముఖ్యమైన వస్తువు- గుర్తొచ్చి టైమ్ చూసుకుంది— నాలుగవుతూంది. షాపులు మూసెయ్యడానికింకో గంట టైముంది.

షాపింగ్ ముగించుకుని వచ్చి అన్నీ సరిగా వున్నాయాని చూసుకుని, తన అలంకరణ ముగించుకుని చివరిసారిగా ఫైనల్ టచెస్ కోసం అద్దంలో చూసుకుంది. పింక్ కలర్ డ్రెస్‌లో తనకు తనే అందంగా అనిపించింది. నీలిరంగు కళ్ళు బంగారు రంగు ఉంగరాల జుట్టుతో పోటీపడ్తున్నాయి అందంలో.

అప్పుడే ఆఫీసునుండి వచ్చిన ఆమె భర్త ఆమెను అప్పుడే క్రొత్తగా చూస్తున్నట్లుగా నిలబడిపోయాడు. అతడిఆశ్చర్యం గమనించి అడిగిందామె "హౌ డు ఐ లుక్" అంటూ. "మార్వలెస్. మోస్ట్‌బ్యూటిఫుల్" అన్నాడతను ఆశ్చర్యంలోంచి తేరుకుని.

ట్రేసీ తన బాయ్‌ఫ్రెండ్ స్టీవ్‌ను పరి



— మాచర్ల శోభ

చయం చేయగానే కాబోయే అల్లుడు గారికి షేక్ హాండ్ ఇస్తూ. "నైస్ టు మీట్ యు" అంది షర్లీ. స్టీవ్ మాత్రం షర్లీనే మెచ్చుకోలుగా చూస్తూ ట్రేసీతో అన్నాడు. "యువర్ మమ్ ఈజ్ యంగ్ అండ్ బ్యూటిఫుల్" అని.

స్టీవ్‌తో పరిచయం. సప్పర్ ఆనందంగా ముగిశాయి. షర్లీ వంట ఎంతగానో మెచ్చుకున్నాడు స్టీవ్. ఆమె అందాన్ని కూడాచాలా సార్లు పొగిడాడతను. ముఖ్యంగా ఆమె తల కట్టు. జుట్టు రంగు. స్టయిల్ చాలా బాగున్నాయన్నాడు. ఇంకో పదేళ్ళు ముందు పుట్టి ఉంటే షర్లీనే పెళ్ళిచేసుకునే వాడినని ట్రేసీతో జోక్ కూడా చేశాడతను. చివరిగా వీడ్కోలు తీసుకుంటూ అంత అందమైన అత్తగారికోసమైనా తను ట్రేసీనే పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు.

ట్రేసీ కూడా వెళ్ళిందతడితో సినిమాకని. వాళ్ళు వెళ్ళగానే ప్రొద్దుట్నుంచీ పనితో అలిసిపోయి ఉందేమో షర్లీ తన అలంకరణ అంతా తీసేసి నైటీ వేసుకుని కాస్త రిలాక్సవుతూ టి. వి. ముందు కూర్చుంది.

అంతలోనే సడన్‌గా తలుపు తీసుకుని ట్రేసీ. వెనకాల స్టీవ్ కూడా వచ్చారు ఏదో మర్చిపోయామంటూ.

"హలో ఐ కేమ్ టు సీ యు అగేన్" అంటున్న స్టీవ్ మాటలు మధ్యలోనే ఆగిపోయాయి, ట్రేసీ వేసిన లైట్ వెల్తురులో షర్లీని చూసేసరికి. అందమైన బంగారు రంగు ఉంగరాల జుట్టు స్థానంలో సగం నెరిసిన వల్చటిజుట్టు. నోటమాట రానంత ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి నిల్చున్న స్టీవ్‌ను చూసి తను విగ్గు అప్పుడే తీసేసిన విషయం గుర్తొచ్చి సిగ్గుతో కందిపోయింది షర్లీ ముఖం.

తనా మధ్యాహ్నం పెళ్ళి కొనుక్కున్న విగ్గు గురించి ఇప్పటికీ ఆమె భర్తా.అల్లుడూ జోక్ చేస్తుంటారట.

---

ఆ రోజు షర్లీ తన కూతురుకు పాప పుట్టింది, చూడడానికి రమ్మంటే వెళ్ళాము నేనూ, అప్పుడే క్రొత్తగా ఈ దేశం (ఇంగ్లండ్) చూడడానికి వచ్చిన మా మామయ్యగారూ.

మేము వెళ్ళే సరికి చాలామంది వాళ్ళ చుట్టాలు. స్నేహితులు సిటింగ్ రూమ్ నిండా ఉన్నారు. మమ్మల్ని సాదరంగా ఆహ్వానించి కూర్చోమని చెప్పి అక్కడి వాళ్ళందరినీ పేరు పేరునా ఒక్కొక్కరినీ పరిచయం చేసి. లోపలి రూమ్‌లోంచి గర్వంగా తన మనుమరాలిని తీసుకొచ్చి చూపించింది షర్లీ. తెల్లగా లావుగా. ఒక్క వెంట్రుకైనా లేని గుండుతో. ఎర్రని చిన్ని నోరుతో ముద్దుగా ఉన్న పాపను చేతుల్లోకి తీసుకుని పాపకోసం కొన్న చిన్న ప్రెజెంట్ పాప తల్లి కిస్తూ అడిగాను. పాప పేరేమిటని.

"హాలీ" చెప్పిందామె.

పాప పుట్టినప్పుడు తన కూతురుకెంత కష్టమయిందీ. అర్ధరాత్రి అయినా అంబులెన్స్ ఎంత త్వరగా వచ్చిందీ. హాస్పిటల్‌లో ఎంత సౌకర్యంగా వుందీ. డాక్టర్లెంత శ్రద్ధ తీసుకుందీ అంతా వర్ణించి చెప్పసాగింది షర్లీ. తర్వాత పావ పోలికలు. రంగు. పేరు గురించి చర్చించుకోసాగారంతా. ఆ చర్చ అలా సాగిసాగి ఇండియా వేపు మళ్ళింది. ఇండియాలో పేరు ఎప్పుడు పెడ్తారు బారసాల ఎంత ఘనంగా చేస్తారు వగైరా వగైరా అడిగి అడిగి తెల్సుకున్నారు వాళ్ళంతా. ఎవరో అడిగారు మా మామయ్యగారి ప్రయాణం గురించి.ఇక్కడికీ. ఇండియాకీ వున్న వాతావరణ భేదానికి ఎలా ఫీలవుతున్నారని. ఇక్కడి చలికి వేడి టీ. కాఫీ త్రాగాలనిపించినట్లే అక్కడి ఎండలకు చల్లటి మంచినీళ్ళు. కూల్ డ్రింక్స్ ఎన్ని త్రాగినా చాలవని చెప్పారుమామయ్యగారు ఇండియా ఎండలను వర్ణిస్తూ. అంతలోనే ఎవరో అన్నారు. "కమాన్ లెట్స్ హేవ్ సమ్ హాట్ టీ" అంటూ. "విల్ యు మేక్ సమ్ టీ ప్లీజ్!" అడిగింది. షర్లీ అప్పుడే లోపలి